జహీరాబాద్ పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

సంగారెడ్డిలో హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మహా ర్యాలీలో పాల్గొన్న హిందూ అనుబంధ సంఘాల నాయకులు

నిజాంపేట్ : హనుమాన్ ఆలయం వద్ద భజన సంకీర్తనలు

నారాయణఖేడ్ : హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సంగారెడ్డిలో హనుమాన్ జయంతి సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న యువత

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హనుమాన్ మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండలాలు, గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీలను నిర్వహించారు. పలువురు దాతలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

*-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్ 12*

పుల్కల్‌లో హనుమాన్ శోభాయాత్ర

గుమ్మడిదలలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

జిన్నారంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ప్రచార సమితి సభ్యులు

అందోల్ : జోగిపేటలో హన్‌మాన్ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, బీఆర్ఎస్ నాయకులు

రామచంద్రాపురంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, నేతలు

## సభను దిగ్విజయం చేయాలి

### ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, ఏప్రిల్ 12 : త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పందశాతం ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కవేలిలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ కోహీర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు 13 ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షుడు, జడ్పీటీసీ స్థానం కూడా గెలువాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే సాధ్యమవుతుందన్నారు.

**సభను దిగ్విజయం చేయాలి**

ఈ నెల 27న కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కోరారు. సమావేశంలో ఆయా మండలాల అధ్యక్షులు నర్సింహులు, తట్టు నారాయణ, వెంకటేశం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు విఠల్‌రెడ్డి, నర్సింహులు, రవికిరణ్, మొల్లయ్య, రమేశ్, మాజీ ఎంపీటీసీ బక్కారెడ్డి, మిథున్‌రాజ్, బంటు రామకృష్ణ, కలీం, ఇఫ్తీకార్, కరణ్, నర్సింహులు, మాణిక్‌ప్రభు, సిద్దప్ప, నర్సింహారెడ్డి, రాజు, సంపత్, మోయినొద్దీన్ ఉన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**

కోహీర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రోగులకు శనివారం కవేలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తమకు వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కలిసికట్టుగా పని చేద్దాం..

### బీఆర్ఎస్ శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పిలుపు

కార్యకర్తలతో కలిసి వరంగల్ సభ వాల్ పోస్టర్‌ను ఆదర్శ్‌రెడ్డి

జిన్నారం, ఏప్రిల్ 12 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి దండుగా కదులుదామని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశంగౌడ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి వరంగల్ సభ వాల్ పోస్టర్‌ను ఆదర్శ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ సభ విజయవంతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని లక్ష్యం మేరకు సభకు జనాన్ని తరలించి విజయవంతం చేద్దామని నిర్దేశం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి దాదాపు 4వేల మందిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, నాయకులు సోమిరెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్‌లు ప్రకాశం చారి, సురేందర్ గౌడ్, ఆంజనేయులు, శివరాజ్, జనార్దన్, గద్దె నరసింహ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వేణు పాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు భార్గవ్, యాదగిరి గౌడ్, రత్నం, నాయకులు రాజేశ్, ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వేణు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణగౌడ్, శాంత వర్మరెడ్డి, శ్రీనివాస్‌చారి, ఆంజనేయులు, గణేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 12 : ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు నగేశ్, మాజీ జడ్పీటీసీ రవీందర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం.ఏ.నజీబ్, మాజీ వైస్ చైర్మన్ ఆహీర్ పరశురామ్, నాయకులు అభిషేక్ శెట్కార్, ముజామ్మిల్, విఠల్, లయక్, శేఖర్, గోపాల్, మశ్చేందర్, అబ్బు పటేల్, రాజు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే**

## నాలుగు రోజుల్లో తమ్ముడి పెండ్లి

### విద్యుత్ షాక్‌తో అన్న మృతి

రమావత్ రమేశ్ (ఫైల్)

పుల్కల్,ఏప్రిల్ 12 : నాలుగు రోజుల్లో పెండ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో తీవ్ర విషాదం చోటు చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని మిన్పూర్ తండాలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబం, పోలీసులలు వివరాల ప్రకారం.. మిన్పూర్ తండాకు చెందిన రమావత్ రమేశ్ (32) శుక్రవారం సాయంత్రం తన పొలం వద్దకు వెళ్లాడు. రెండు రోజుల క్రితం ఈదురు గాలులకు తెగిన విద్యుత్ వైర్లను గమనించక వాటిని తాకడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. రమేశ్ ప్రతిరోజు అడ్డకూలీగా సంగారెడ్డిలో పనిచేసేవాడు. శుక్రవారం పని నుంచి ఇంటికి తిరిగి వచ్చి పొలం వద్దకు వెళ్లి ప్రమాదం బారినపడ్డాడు. ఈనెల 10న ఈదురు గాలులకు తెగిపోయిన విద్యుత్ వైర్లను లైన్‌మెన్ సరిగ్గా మరమ్మతులు చేయకుండానే వెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని కుటుంబసభ్యులు ఆరోపించారు. శనివారం మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు. మృతుడికి భార్య లత, కుమార్తెలు హిమబిందు (9), సింధుప్రియ (7) ఉన్నారు. రమేశ్ మరణంతో అతని తమ్ముడు వినోద్ వివాహం ఈనెల 16న జరగాల్సి ఉండగా, వాయిదా పడింది.

## వీరభద్రస్వామి ఆలయంలో చండీహోమం

చండీహోమాన్ని నిర్వహిస్తున్న చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఈవో శశిధర్‌గుప్తా

గుమ్మడిదల, ఏప్రిల్12 : చైత్రమాసం పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో చండీ హోమాన్ని శనివారం నిర్వహించారు. దీనికి ఆలయ కమిటీ చైర్మన్ మద్దిప్రతాప్‌రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, వేద పండితులు, ధర్మకర్తల సమక్షంలో చండీహోమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.

అమీన్‌పూర్ ఆంజనేయస్వామి దేవాలయానికి ఊరేగింపుగా వెళ్తున్న హనుమాన్ భక్తులు. - అమీన్‌పూర్ ఏప్రిల్ 12

## కాజిపల్లి బొల్లారం రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదం

జిన్నారం, ఏప్రిల్ 12 : రెండు రోజుల కింద కురిసిన భారీ గాలివానకు మండలంలోని కాజీపల్లి నుంచి బొల్లారం మున్సిపాలిటీకి వెళ్లే రహదారి పక్కనే గల ఫెన్సింగ్ రేకులు రోడ్డుపైకి వాలాయి. దీంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ దారి గుండా ప్రయాణం పెను ప్రమాదకరంగా మారింది. వాలిపడిన ఫెన్సింగ్ రేకులను తొలిగించాలని ప్రయాణికులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

**కాజిపల్లి బొల్లారం రోడ్డుకు అడ్డంగా వాలిపడిన ఫెన్సింగ్ రేకులు**

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జహీరాబాద్, ఏప్రిల్ 12 : జహీరాబాద్ పట్టణంలోని 132/33 విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నేడు మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు జహీరాబాద్ డివిజన్ ఇంజనీర్ అధికారి శనివారం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7-30 గంటల నుంచి 10 గంటల వరకు డివిజన్ పరిధిలోని ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, జహీరాబాద్, కోహీర్ మండలాల్లోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఆయా మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని సూచించారు.

### హోరా హోరీగా కుస్తీ పోటీలు

హోరాహోరీగా తల పడుతున్న మల్ల యోధులు

నాగల్‌గిద్ద, ఏప్రిల్12 : మండల పరిధిలోని కిషన్ నాయక్ తండా పంచాయితీలో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. గెలుపొందిన మల్ల యోధులకు బహుమతులు ప్రదానం చేశారు.

## ఆందోళనలు ఉధృతం చేస్తాం

### 67వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



గుమ్మడిదలలో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న దోమడుగు గ్రామస్తులు

గుమ్మడిదల, ఏప్రిల్ 12 : ప్యారానగర్ డంపింగ్‌యార్డును వ్యతిరేకిస్తూ ఆందోళనలు ఉధృతం చేయబోతున్నామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో దోమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, కడారి మురళి, బాల్‌రెడ్డి, మంగయ్య, అభిశెట్టి యాదగిరి, ఆర్.శేఖర్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, కిరణ్, అప్సర్ 67వ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్ గ్రామాల్లో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. వీరికి జేఏసీ కమిటీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మందభాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్‌యార్డుపై అభ్యంతరాలు తెలియజేయాలని సూచించడంతో శుక్రవారం నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల ప్రజలు డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా అభ్యంతరాలు తెలియజేశారన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రజలు మంగళవారం అభ్యంతరాలు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అన్ని మున్సిపాలిటీ గ్రామాల ప్రజలు కూడా అభ్యంతరాలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అభ్యంతరాలు పూర్తిగా డంపింగ్ యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను వ్యతిరేకిస్తున్నందున్న రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జేఏసీ నాయకులు నక్క వెంకటేశంగౌడ్, బాల్‌రెడ్డి, కిష్టాగౌడ్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్గోయిలో మురుగు కాల్వ స్లాబ్ ధ్వంసం

ధ్వంసమైన మురుగు కాల్వ స్లాబ్

**ఇబ్బందిగా మారిన గ్రామస్తుల రాకపోకలు**

ఝరాసంగం, ఏప్రిల్ 12 : మండల పరిధిలోని ఎల్గోయిలో హనుమాన్ మందిరం సమీపంలో రోడ్డుపై ఉన్న మురుగు నీటి కాల్వ స్లాబ్ పూర్తిగా ధ్వంసమై గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా ఈ సమస్య వల్ల రాకపోకలు కష్టతరమవుతున్నాయి. ద్విచక్ర వాహనాలు తప్ప పెద్ద వాహనాలు ఈ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధికారులు పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ మూడు నాలుగు మాసల తర్వాత అదే పరిస్థితి నెలకొంటుంది. ఈ ధ్వంసమైన మురుగు కాల్వ స్లాబ్ వల్ల రోజువారి కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో సుధాకర్‌ను వివరణ కోరగా, మురుగు కాల్వ స్లాబ్ శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పరిష్కారం చేస్తామంటూ.. అప్పటి వరకు తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేయిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు పట్టాల ప్రదానం

సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలోని ఎంఎన్ఆర్ వైద్య కళాశాల కన్వికేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కళాశాలలో మెడికల్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య శాస్త్ర విశ్వవిద్యాలయం వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ పీవీ నందకుమార్‌రెడ్డి ఎంఎన్ఆర్ చైర్మన్ రవివర్మ, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-కంది, ఏప్రిల్ 12**

## మహనీయులకు ఘన నివాళి

తారా ప్రభుత్వ కళాశాలలో మహాత్మా జ్యోతి రావ్ పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విభాగాల ఆధ్వర్యంలో మహనీయుల చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**-సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 12**

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై నాగలక్ష్మి

జిన్నారం, ఏప్రిల్ 12 : సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై నాగలక్ష్మి అన్నారు. శనివారం జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచితే తద్వారా సైబర్ నేరాలను నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శి మాణిక్యం, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తైబజార్ బహిరంగ వేలం

పటాన్‌చెరు రూరల్, ఏప్రిల్ 12 : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్, పాశమైలారం గ్రామాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ బహిరంగ వేలం పాట నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు శనివారం మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇస్నాపూర్‌లో 28వ తేదీ, చిట్కుల్‌లో 29న, పాశమైలారంలో 30వ తేది ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు 11 నుంచి 25వ తేదీ వరకు కార్యాలయంలో దరఖాస్తు రుసుము రూ.వెయ్యి చెల్లించి ఫారాలను పొందవచ్చన్నారు. వేలం పాటల ద్వారా వచ్చే ఆదాయం మున్సిపల్ అభివృద్ధికి దోహదపడుతుందని కమిషనర్ తెలిపారు.

## వనజీవి రామయ్య మృతిపట్ల సంతాపం

జహీరాబాద్, ఏప్రిల్ 12 : ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతి పట్ల శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటికిపైగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు వనజీవి ఎనలేని కృషి చేశాడన్నారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న లారీల పట్టివేత

జహీరాబాద్, ఏప్రిల్ 12 : అనుమతి లేకుండా అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న లారీలను పట్టుకున్నట్లు హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపారు. శనివారం న్యాల్‌కల్ మండలంలోని శంశోల్లాపూర్ గ్రామ శివారులో వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమతులు, పత్రాలు లేకుండా అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా అక్రమంగా రాయిని తరలిస్తున్న లారీలపై తగు చర్యల నిమిత్తం న్యాల్‌కల్ తహసీల్దార్‌కు అప్పగించారు. లారీలను హద్నూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

## కరెంటు కోతలతో ఇబ్బందులు

హత్నూర, ఏప్రిల్ 12 : నిత్యం కరెంటు కోతలు విధిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవి కావడంతో ఓవైపు మండుతున్న ఎండలు మరోవైపు కరెంటు కోతలతో తీవ్ర ఉక్కపోతకు గురవుతున్నారు. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చల్లని గాలి కోసం ఇండ్లల్లో కూలర్లు, ఫ్యాన్ల కింద సేద తీరే ప్రజలు ఒక్కసారిగా కరెంటు కోతలు విధిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. చిన్నపాటి ఈదురుగాలులు సంభవించినా గంటల తరబడి కరెంటు కట్‌చేస్తున్నారని పలుగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ బోర్లకు సరఫరా అయ్యే కరెంటు సైతం అడపాదడపా కట్‌చేస్తుండటంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

I am herein sending the public notice, It is to inform to the General Public that by client Mr. Penmatcha Venkata Narasimha Raju, S/O. Late P.V.Krishnam Raju is purchasing and entering in to sale Deed transfer with Mr Kasini Chandra Kanth S/o Kasini Vijay Kumar, for the purchase of agriculture land All that Piece and Parcel of Agricultural Dry land in Survey No.265ఉ3/1, admeasuring an extent of Ac. O-12 Gts., situated at Shivampet Village, Chowtakur Mandal, Sangareddy District, T.S. and bounded by:-North :Agriculture land of Partners of P.V.Narsimha Raju, South: Agriculture land of Partners of P.V.Narsimha Raju, East:Sy No.263 and 264, West: Sy No.267 and also with Gundu Harish S/O Gun Shanker, for the purchase of agriculture land All that Piece and Parcel of Agricultural Dry land in Survey No.265ఉ3/2, admeasuring an extent of Ac. O-05 Gts., situated at Shivampet Village, CHOWTAKUR Mandal, Sangareddy District, T.S. and bounded by:-North :Agriculture land of Partners of P.V.Narsimha Raju, South: Agriculture land of Partners of P.V.Narsimha Raju, East: Sy No.263 and 264, West: Sy No.267 and is willing to pay the sufficient total sale consideration amount and to registration the land in his name. It is further informed that, if any person/persons are interested in claiming the title over the above said land, may contact the undersigned with documentary evidence within period of Five(5) days, Failing which my client will proceed with the execution of Agreement sale deed in their favour and further continue with registration and no objections whatsoever will be entertained subsequently, hence public are beware of above transaction.
Publish the enclosing Court Notice in your daily news Paper in the main edition and send two copies of the said news papers to enable us to file for record purpose.
Thank You.
**Sd/- G. Srikanth,** Advocate
Off: 4-8-17/A, Mangeera Nagar Colony, Near Karachi Bakery, Sangareddy (Dist & Town), Telangana-502001. Ph:+91 9010118930
E-mail: srikanthadvocate5@gmail.com.